విద్యుత్ సిబ్బందికి సూచనలిస్తున్న డీఈ హుస్సేన్‌నాయక్

జాతర ఏర్పాట్లను పరిశీలించిన డీఈ

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 14 : మండలంలోని ఇప్పగూడెం చింతగట్టు సమ్మక్క జాతరలో విద్యుత్ సరఫరా ఏర్పాట్లను, శివునిపల్లిలోని 33/11 కేవీ పరిధిలోని ఇప్పగూడెం సబ్‌స్టేషన్ ఫీడర్లను విద్యుత్‌శాఖ స్టేషన్‌ఘన్‌పూర్ డీఈ హుస్సేన్‌నాయక్ బుధవారం పరిశీలించారు. ఇప్పగూడెంలో జరిగే సమ్మక్క జాతరకు అనుభవం ఉన్న విద్యుత్ సిబ్బంది ద్వారా ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని హుస్సేన్‌నాయక్ కోరారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యుడు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి, కమర్షియల్ ఏఈ బీ నాగలక్ష్మి, శివునిపల్లి ఏఈ శివకుమార్, లైన్‌మెన్లు కాలురాం, సాయిబాబా, జేఎల్‌ఎం సురేందర్ పాల్గొన్నారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి

ఎస్బీఐ వరంగల్ ఆర్‌ఎం అబ్దుల్ రహీం

మీదికొండ గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్బీఐ వరంగల్ ఆర్‌ఎం అబ్దుల్ రహీం

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 14 : ఖాతాదారులు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని ఎస్బీ ఐ వరంగల్ రీజినల్ మేనేజర్ అబ్దుల్ రహీం అన్నారు. బుధవారం మండలంలోని మీదికొండ గ్రామంలో మారి సంస్థ చైర్మన్ నాగరబోయిన యాదగిరి అధ్యక్షతన ప్రజలు, మహిళా సంఘాల సభ్యులకు బ్యాంకు లావాదేవీలు, రు ణాల చెల్లింపు, బ్యాంకులు అందించే సేవలపై అవగాహన కల్పించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ పంట రుణాలు, వ్యక్తిగత రుణాలు పెండిం గ్ లేకుండా చెల్లించాల న్నారు. ఎన్‌పీఏలు లేకుం డా ఉన్న ఖాతాదారులు ఎన్నో సదుపాయాలు, సౌకర్యాలు పొందవచ్చని ఆయ న సూచించారు. కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎస్బీఐ మేనేజర్ శేఖర్‌బాబు, ఫీల్డ్ ఆఫీసర్ కట్టస్వామి, ఎస్బీఐ సీఎస్‌పీ జోగు వసంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో కంటి దవాఖాన

కంటి దవాఖాన వద్ద ఎస్సై సతీశ్, ఎంపీడీవో రఘురామకృష్ణ

బచ్చన్నపేట, ఫిబ్రవరి 14 : గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎల్వీ ప్రసాద్ కంటి దవాఖాన అందుబాటులో ఉంటుందని ఎస్సై కంకల సతీశ్, ఎంపీడీవో రఘురామకృష్ణ, ఎంపీటీసీ ఆల్వాల రాధాఎల్లయ్య తెలిపారు. బుధవారం మండలకేంద్రంలోని జనగామ రోడ్‌లో ఎల్వీ ప్రసాద్ కంటి దవాఖాన, కృష్ణ సింధూర కంటి దవాఖాన సిద్దిపేట సంయుక్తంగా ఏర్పాటు చేసిన 264వ విజన్ సెంటర్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి చూ పుతో బాధపడే వారికి కేంద్రం ఎంతగానో ఉపయోపడుతుందన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తారన్నారు. అవసరమైన వారికి కంటి అద్దాలు ఇస్తారని, ఆపరేషన్లు చేయిస్తారని తెలిపారు. మండల ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నల్లగోని బాలకిషన్‌గౌడ్, ఆల్వాల ఎల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు జిల్లెల్ల మహేందర్‌రెడ్డి, పులిగిల్ల పాండురంగం, రమేశ్, గోలి బుచ్చిరాజు, పంచాయతీ కార్యదర్శి అనిల్‌రాజ్, బిల్ కలెక్టర్ చక్రధర్ పాల్గొన్నారు.

కొడకండ్లలో మహిళ లకు చీరెలు పంపిణీ

కొడకండ్ల, ఫిబ్రవరి 14 : మేడారంలో జరిగే వనదేవతల జాతర సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో బుధవారం మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ సురేశ్‌నాయక్, మండల ఇన్‌చార్జి ప్రసాద్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వనం మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

వ్యవసాయ భూమి అమ్మబడును

★12ఎ|| తరి పొలము, 10ఎ|| రాగడి, వీటికి నీటి సౌకర్యం కలదు. ముస్త్యాలపల్లి గ్రామం, నడికూడ మం||, హనుమకొండ జిల్లా. ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-323212

PLOT FOR SALE
★1089 గజముల ప్లాట్, సర్వే నెం. 187, L.R.S. కూడా కట్టబడినది. దర్గా గ్రామం, కాజీపేట మండలం, ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-323213

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

రైతులందరికీ అందని పంట సాయం

- యాసంగిలో మూడెకరాలలోపు ఇచ్చి ఆపేసిన కాంగ్రెస్ సర్కారు
- గత సీజన్‌లో ఈపాటికే 'రైతుబంధు' డబ్బు లిచ్చిన కేసీఆర్ ప్రభుత్వం
- పంట పెట్టుబడులకు అప్పుల కోసం వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరుగుతున్న రైతులు

జనగామ, ఫిబ్రవరి 14 (నమస్తే తెలంగాణ) : రెండు నెలలుగా 'రైతుబంధు' కోసం ఎదురుచూసిన రైతులు యాసంగి పెట్టుబడి కోసం అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొన్నది. అదనులో విత్తనాలు, ఎరువులు, పురుగుల మందుల కొనుగోలు సహా వ్యవసాయ కూలీలు, దున్నకాల కోసం డబ్బులేక వడ్డీ వ్యాపారులు, దళారులను ఆశ్రయిస్తున్నారు. జిల్లాలో ప్రస్తుత యాసంగి సీజన్‌లో 1,89,276 మంది రైతులకు రూ.206.82 కోట్లు రైతుబంధు పథకంలో సాయం అందాలి. కానీ ఇప్పటి వరకు 1,34,286 మందికి రూ.88.75 కోట్లు మాత్రమే ఇచ్చారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో యాసంగి, వానకాలం సీజన్లకు సంబంధించిన రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాల్లో రంచన్‌గా జమయ్యేవి. ఏడాదికి రెండుసార్లు (ఎకరానికి రూ.5వేల చొప్పున సంవత్సరానికి రూ.10వేలు) వచ్చేవి. సాగుకు ముందే డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ అవడంతో రైతులు పెట్టుబడికి ఢోకాలేకుండా సంబురంగా సాగు చేసుకునే వారు. ముందస్తుగానే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ పనిముట్లు కొనుగోలు చేసి సిద్ధంగా పెట్టుకునే వారు. యాసంగి సీజన్‌లో ఈ సమయానికి భూములన్నీ పంటలతో కళకళలాడేవి. కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల ముందే రైతుబంధు సాయం ఖాతాల్లో వేసేందుకు సిద్ధమైతే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో సాయం నిలిచిపోయింది. తాము గెలిచిన వెంటనే రైతుబంధు సాయాన్ని ఎకరానికి రూ.10 వేల నుంచి రూ.15 వేలకు పెంచి ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే సవాలక్ష కొర్రీలు పెట్టి రైతుబంధును ఆపేసారు. దీంతో సమయానికి చేతిలో డబ్బులు లేక రైతులు సగానికి సగం తమ భూములను వదిలేయడంతో జనగామ జిల్లాలో ఎక్కడ చూసినా ఖాళీ భూములే కనిపిస్తున్నాయి. ఈ యాసంగి సీజన్‌లో జిల్లాలో వరి సాగు సగానికి తగ్గడంతో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే సాయాన్ని పంపిణీ చేయాలని అన్నదాతలు కోరుతున్నారు.

వరి కోసేటప్పుడు ఇస్తర 'రైతుబంధు'..?

స్టేషన్ ఘన్‌పూర్ : దేశానికే అన్నం పెట్టే స్థాయికి ఎదిగిన తెలంగాణ రైతులకు మళ్లీ కష్టాలు వచ్చేట్లున్నయి. కేసీఆర్ సార్ పాలనలో పంటలకు నీరు, ఉచిత కరెంట్ ఇవ్వడంతోపాటు ఏటా రెండు సార్లు రైతుబంధు డబ్బులు రంచన్‌గా పడేవి. ప్రస్తుతం మూడెకరాలలోపు వారికే పంట సాయం అందింది. నాకున్న నాలుగు ఎకరాల్లో నాట్లు వేసినం. ఇంకా రైతుబంధు పడలె. పెట్టుబడికి అప్పులు చేయాల్సి వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యానికి బోనస్ ఇస్తదంటే నమ్మకం లేదు. మళ్లీ రైతులకు కష్టాలు వచ్చినయ్.

- కొంతం రజిత, రైతు, గ్రామం శివునిపల్లి

కాంగ్రెస్ పాలనలో రైతులకు ఇబ్బందులు..

రఘునాథపల్లి : మూడున్నర ఎకరాలలోపు రైతులకు మాత్రమే రైతుబంధు ఇచ్చారు. మిగిలిన వారికి నేటికీ పంట సాయం అందలేదు. నాకు నాలుగు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. యాసంగిలో పెట్టుబడి లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నం. బీఆర్ఎస్ పాలనలోనే కేసీఆర్ సార్ రైతుబంధు డబ్బులు బ్యాంకుల్లో జమ చేసేవారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదు. ఇప్పటికైనా రైతులందరికీ పంట సాయం అందించాలి. లేకుంటే ఆందోళన చేస్తాం.

-మంకెన అన్నపురెడ్డి, రైతు, కోమల్ల చింతలగూడెం

హైదరాబాద్‌కు తరలివెళ్లిన

ట్రైనీ కానిస్టేబుళ్లు

సుబేదారి, ఫిబ్రవరి 14 : పోలీసు ఉద్యోగాలకు ఎంపికైన ట్రైనీ కానిస్టేబుళ్లు నియామక పత్రాలను అందుకోవడానికి హైదరాబాద్‌కు ప్రత్యేక బస్సుల్లో తరలివెళ్లారు. బుధవారం హనుమకొండలోని వరంగల్ పోలీసు కమిషనరేట్ ఎదుట సీపీ అంబర్ కిశోర్ ఝా, వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. కమిషరేట్ నుంచి వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాలకు చెందిన 982 మంది అభ్యర్థులు సివిల్, ఏఆర్, స్పెషల్, ఎక్సైజ్, జైలు వార్డర్స్, ఐటీ కమ్యూనికేషన్ విభాగాల కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. పోలీసు ఉద్యోగాలు సాధించి కుటుంబాలకు అండగా ఉంటూ, ప్రజలకు నిరంతరం సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, అదనపు డీసీపీ సంజీవ, ఏసీపీలు సురేంద్ర, అనంతయ్య, ఆర్ఐలు స్పర్జన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

డబ్బులు చెల్లించకుంటే ఓపెన్ టెండర్

బుగులు వేంకటేశ్వర ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న

సమ్మక్క జాతర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఈవో, ఉత్సవ కమిటీ

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 14 : సమ్మక్క, సారలమ్మ జాతరలో వివిధ షాపుల నిర్వహణకు టెండర్లు పాడిన వ్యాపారులు డబ్బులు చెల్లించకుంటే ఓపెన్ టెండర్ చేపడతామని బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న అన్నారు. బుధవారం మండలంలోని ఇప్పగూడెం, కోమటిగూడెం, రంగరాయగూడెం, అక్కపల్లిగూడం గ్రామాల పరిధిలో జరుగు ఇప్పగూడం చింతగట్టు సమ్మక్క జాతర వద్ద కొబ్బరికాయ కొట్టి వాల్ పోస్టర్‌ను ఈవో లక్ష్మీప్రసన్న, సీఐ ముస్క రాజు, ఉత్సవ కమిటీ బాధ్యులు శిరీష్‌రెడ్డి, మందపురం ఎల్లగౌడ్‌తో కలిసి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ఈ నెల 6న నిర్వహించిన టెండర్లలో వివిధ షాపులకుగాను రూ.8.65లక్షలకు పాట పాడారని, కానీ ఇంతవరకు కొందరు డబ్బులు చెల్లించలేదన్నారు. దీంతో జాతర అభివృద్ధి పనుల్లో ఆలస్యం నెలకొందన్నారు. గురువారం వరకైనా టెండర్ డబ్బులు చెల్లించని వారి షాపులకు ఓపెన్ టెండర్ నిర్వహిస్తామని స్పష్టం చేశారు. అనంతరం జాతర అభివృద్ధిపై చర్చించి, పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని కాంట్రాక్టర్లను ఆమె కోరారు.

కార్యక్రమంలో ఎస్సై నాగరాజు, ఐత వీరేశం, సట్ల రాజు, కరుణాకర్, గొడిశాల యాదిగిరి, మునిగల రమేశ్, పాలకుర్తి ఆలయ సూపరింటెండెంట్ వెంకటయ్య, ఆలయ సిబ్బంది రమేశ్, అశోక్, ఓంప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పూజలు నిర్వహిస్తున్న పూజారి ఆనంద్

ఘనంగా వసంత పంచమి వేడుకలు

బచ్చన్నపేట, ఫిబ్రవరి 14 : వసంత పంచమి సందర్భంగా మండల కేంద్రంలోని అంజయ్యనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్కండేయస్వామి ఆలయ పూజారి గణపురం ఆనంద్ ఆధ్వర్యంలో సరస్వతీదేవికి పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. పూజారి ఆనంద్ అంగన్‌వాడీ టీచర్లు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి అనిల్, అంగన్‌వాడీ టీచర్ గణపురం కవిత, ఆయా తేలుకంటి రాజేశ్వరీ, ఆశ వర్కర్ మల్లీశ్వరి పాల్గొన్నారు.

సోమేశ్వరాలయంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న అర్చకులు

సోమేశ్వరాలయంలో ఘనంగా పూజలు

పాలకుర్తి, ఫిబ్రవరి 14: స్వయంభు సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో బుధవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమేశ్వరుస్వామి సన్నిదిలో కొలువుదీరిన శ్రీచండీకాదేవి అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు తరలి వచ్చి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండదిగువన ఉన్న సుబ్రమణ్యస్వామి, ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులు పూజలు నిర్వహించారు.

దేవరుప్పల ఎస్సైకి సన్మానం

దేవరుప్పుల, ఫిబ్రవరి 14 : దేవరుప్పుల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నక్కల చెన్న కేశవులును మండలంలోని కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు బుధవారం వేర్వేరుగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు నల్ల శ్రీరాం, నాయకులు కాసారపు ధర్మారెడ్డి, కాడబోయిన గణేశ్, తోటకూరి పాండు, కృష్ణ, బోనగిరి యాకస్వామి, పాము సత్యనారాయణ, వీరన్న, బీఆర్ఎస్ నాయకులు ఏల సుందర్, కారుపోతుల యాదగిరి, ధరావత్ తండా మాజీ సర్పంచ్ గేమానాయక్, రాంకోటి ఎస్సైని సత్కరించారు.

ఎస్సై చెన్నకేశవులును సన్మానిస్తున్న నాయకులు

ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

పాలకుర్తి దవాఖాన వద్ద వైద్యులు, సిబ్బందితో ఝాన్సీరెడ్డి

పాలకుర్తి, ఫిబ్రవరి14: వైద్యాధికారులు సమయ పాలన పాటించాలని, డాక్టర్లు రోగులకు మెరుగైన సేవలందించాలని కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాం డ్ల ఝాన్సీరెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్యకేంద్రాన్ని ఆమె సందర్శించారు. వార్డులను పరిశీలించి దవాఖానలో సౌకర్యాలు, సమస్యల పై అడిగి తెలుసుకున్నారు. నిరుపయోగంగా ఉన్న పోస్ట్‌మార్టమ్ గదిని సందర్శించారు. దవాఖానలో వైద్య సేవలు, మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. సీఎం రే వంత్‌రెడ్డి వైద్య రంగానికి ప్రాధాన్యమిస్తున్నారని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో వై ద్యాధికారులు డాక్టర్లు రవిరాథోడ్, స్ఫూర్తి, లింగమూర్తి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలి

జిల్లా ఉపాధి కల్పనాధికారి ఉమారాణి

స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి 14 : ఎస్సీ, ఎస్టీకి చెందిన యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఉమారాణి అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని ఐ కన్వెన్షన్ హాల్‌లో రాష్ట్ర ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ప్రొడక్టివిటి కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో యువతకు నైపుణ్య శిక్షణకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమారాణి మాట్లాడుతూ యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో స్థిరపడాలని కోరారు. అనంతరం శిక్షణ పూర్తి చేసిన వారికి ధ్రువీకరణ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీసీ కోఆర్డినేటర్ సత్యం, శిక్షణ నిర్వాహకులు వినోద్ పాల్గొన్నారు.

శిక్షణ పూర్తి చేసిన వారితో జిల్లా ఉపాధి కల్పనాధికారి ఉమారాణి

గ్రామీణ క్రీడల్లో సీజేఐటీ విద్యార్థుల ప్రతిభ

విజేతగా నిలిచిన సీజేఐటీ కళాశాల విద్యార్థులు

జనగామరూరల్, ఫిబ్రవరి 14 : మాతృదర్శన్ ట్రస్టు నేతృత్వంలో మండలంలోని చంపక్‌హిల్స్‌లో నిర్వహించిన గ్రామీణ క్రీడల్లో యశ్వంతాపూర్ క్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. దీంతో కళాశాలకే మంచి పేరు తెచ్చారు. కబడ్డీ పోటీల్లో విద్యార్థులు రోహన్‌కుమార్, రాజు, సునీత్, అజయ్, ప్రశాంత్, సాయిరాం, నిజామొద్దీన్ తమ ప్రతిభను కనబర్చారు. విజేతగా నిలిచిన జట్టును పీడీ ఆరలాండ్‌రెడ్డి, కళాశాల డైరెక్టర్ విజయపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రెడ్డి అభినందించారు.

బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోలు

స్టేషన్‌ఘన్‌పూర్ ఎంపీడీవోగా ఉమాదేవి

ఉమాదేవి

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 14 : స్టేషన్‌ఘన్‌పూర్ ఎంపీడీవోగా ఎం ఉమాదేవి బుధవారం బాధ్యతలు చేపట్టారు. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల ఎంపీడీవోగా విధులు నిర్వర్తిస్తున్న ఉమాదేవిని స్టేషన్‌ఘన్‌పూర్‌కు బదిలీ చేశారు. ఇక్కడ ఇన్‌చార్జి ఎంపీడీవోగా పని చేసిన శ్రీధర్‌స్వామిని ఖమ్మం జిల్లాకు బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

పాలకుర్తి ఎంపీడీవోగా ఆవుల రాములు...

ఆవుల రాములు

పాలకుర్తి రూరల్, ఫిబ్రవరి 14 : పాలకుర్తి ఎంపీడీవోగా ఆవుల రా ములు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఎంపీడీవోల బదిలీలు చేపట్టింది. ఇందులో భాగంగా పాలకుర్తి ఎంపీడీవోగా విధులు నిర్వర్తించిన వనపర్తి అశోక్‌కుమార్‌ను ఖమ్మం జిల్లా రఘునాథపాలెం ఎంపీడీవోగా బదిలీ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం ఎంపీడీవోగా విధు ల్లో ఉన్న ఆవుల రాములును పాలకుర్తి ఎంపీడీవోగా బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం బాధ్యతలు చేపట్టి మాట్లాడారు. అందరి సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఎంపీడీవోను ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మదార్ ఘనంగా సత్కరించారు.

లింగాలఘనపురం ఎంపీడీవోగా జలేందర్‌రెడ్డి

జలేందర్‌రెడ్డి

లింగాలఘనపురం, ఫిబ్రవరి 14 : లింగాలఘనపురం ఎంపీడీవోగా జలేందర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. మూడు సంవత్సరాల సర్వీసును పూర్తి చేసుకున్న ఎంపీడీవోలను పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ప్రభుత్వం బదిలీలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ఇక్కడ పని చేసిన సురేందర్‌నాయక్‌ను ఖమ్మం జిల్లాకు బదిలీ చేసింది. ఆయన స్థానంలో యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట ఎంపీడీవోగా ఉన్న జలేందర్‌రెడ్డిని నియమించింది. బాధ్యతలు చేపట్టిన ఆయన ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో ఎంపీవో మల్లికార్జున్, సూపరింటెండెంట్ సీతారాంనాయుడు పాల్గొన్నారు.

బీసీ రాజ్యాధికార సమితి జిల్లా ప్రచార కార్యదర్శిగా కృష్ణమూర్తి

కృష్ణమూర్తి

రఘునాథపల్లి. ఫిబ్రవరి 14 : బీసీ రాజ్యాధికార సమితి జిల్లా ప్రచార కార్యదర్శిగా రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన చింతకింది కృష్ణమూర్తిని నియమించారు. ఈ మేరకు బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు దాసు సురేశ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారం దిశగా పోరాడుతానన్నారు. జిల్లా వ్యాప్తంగా మండల కమిటీలను ఏర్పాటు చేసి సంఘాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు.

లంబాడీ ఐక్యవేదిక నియోజకవర్గ ఇన్‌చార్జిగా భూక్యా రవీందర్

భూక్యా రవీందర్

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 14 : లంబాడీ ఐక్యవేదిక (లైవ్) స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా మండలంలోని చంద్రుతండా జీపీ పరిధిలోని మాన్‌సింగ్ తండాకు చెందిన భూక్యా రవీందర్ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్‌నాయక్ జాదవ్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రవీందర్‌నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన లంబాడీ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు రాజుకుమార్ జాదవ్, రమేశ్ నాయక్ జాదవ్‌తోపాటు నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గిరిజన తండాల్లో మౌలిక వసతులు ఏర్పాటుకు, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

పోచన్నపేటలో కేబుల్‌వైర్ చోరీ

బచ్చన్నపేట, ఫిబ్రవరి 14 : మండలంలోని పోచన్నపేటలో గుర్తు తెలియని వ్యక్తులు రైతుల వ్యవసాయ బావుల వద్ద ఉన్న కేబుల్ వైర్‌ను చోరీ చేశారు. పెద్దవాగు సమీపంలో గూడ సిద్ధారెడ్డి, మ్యాక నర్సింహులు, పరిదె కొమురయ్య, పేరబోయిన వెంకటయ్య, తుప్పతి బాలయ్య, నర్ర కరుణాకర్‌రెడ్డి, కామిడి బాల్‌రెడ్డి, సత్తయ్య, మహేందర్‌కు చెందిన రైతుల బావుల వద్ద సుమారు రూ.లక్ష విలువైన కేబుల్‌ను తీసుకెళ్లారు. కాగా కేబుల్ వైర్‌ను బచ్చన్నపేటలో ఓ స్క్రాప్ షాపులో విక్రయించినట్లు సమాచారం. దీనిపై పోలీసు అధికారులు స్పందించి కేబుల్ వైర్‌ను చోరీ చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు కోరారు.

మతిస్థిమితం లేని మహిళ కు పోలీసుల చేయూత

లింగాలఘనపురం, ఫిబ్రవరి 14 : మతిస్థ